మట్టిలో మాణిక్యాలు వెలుగులోకి...

- 'ఆడుదాం ఆంధ్రా'తో గ్రామీణ క్రీడాకారులకు గుర్తింపు
- నియోజకవర్గంలో అట్టహాసంగా పోటీలు ప్రారంభం



చిట్టివలస బంతాట మైదానంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

తగరపువలస: గ్రామీణ యువతీ యువకులను క్రీడాకారులుగా తీర్చిదిద్ది, వారిలోని ప్రతిభ వెలికితీసేందుకు 'ఆడుదాం ఆంధ్రా' ఆటల పోటీలు దోహదపడతాయని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. దేశభక్తి పెరగడంతోపాటు వ్యసనాలకు దూరంగా వుంటారన్నారు. 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా చిట్టివలస బంతాట మైదానంలో కబడ్డీ, క్రికెట్ పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవీఎంసీ భీమిలి జోన్‌లో 'ఆడుదాం ఆంధ్ర' పోటీలకు నాలుగు వార్డుల నుంచి 5 వేల మందికి పైగా క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు 2024 ఫిబ్రవరి 9 వరకు పోటీలు జరుగుతాయన్నారు. విజేతలకు నగదు బహుమతులు రూ.35 వేల నుంచి రూ.5 లక్షల వరకు అందిస్తామన్నారు. ప్రతీ విద్యార్థి పి.వి.సింధు లాంటి క్రీడాకారులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో దాట్ల పెదబాబు, ఎలమంచిలి సూర్యనారాయణ, జెడ్పీ్స బి.రాము, ఎంపీడీవో జానకి, ఎంఈవోలు శివరాణి, జయప్రద, నాయకులు అక్కరమాని రామునాయుడు, శిల్లా కరుణాకరరెడ్డి, చిల్ల భాస్కరరెడ్డి, జగుపల్లి ప్రసాద్, బింగి హరికిరణ్, కొప్పల రమేష్, జీవీ రమణ, జీరు సుజాత, చిల్ల ప్రమీల, నమ్మి లక్ష్మణ, అక్కరమాని చినబాబు, పందిరి విజయ్, పీతల వెంకట అప్పారావు, చిల్ల సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

కొమ్మాది: రాష్ట్రంలోని క్రీడాకారులను ప్రోత్సహించడమే ధ్యేయంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రారంభించారని మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతు అన్నారు. జీవీఎంసీ 5వ వార్డు మారికవలసలో మంగళవారం ఆయన క్రీడా పోటీలు ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ముచ్చు రామారావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

ఆనందపురం : క్రీడల్లో రాణిస్తే యువతకు ఉజ్వల భవిష్యత్ వుంటుందని, వారిని క్రీడాకారులుగా తీర్చిదిద్దడానికే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా పోటీలు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల్లో రాణించిన వారు ఉన్నత స్థానాలకు చేరుకుంటారన్నారు. ప్రతిభ గల క్రీడాకారులకు ప్రభుత్వ సాయంతోపాటు తాను వ్యక్తిగతంగా ఆర్థిక సాయం అందిస్తానని తెలిపారు. అన్ని గ్రామాల్లోని క్రీడాకారులను నాయకులు ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రీడా పోటీలను ప్రారంభించారు. ఆనందపురం ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న బి.శైలజ ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన వంద మీటర్ల రన్నింగ్ పోటీల్లో వెండి పతకం, రిలే పోటీలో కాంస్య పతకం సాధించి జాతీయ పోటీలకు ఎంపికవడంతో రూ.10వేలు, జేఎస్టీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో ప్రతిభ కనబరిచిన సీహెచ్.సాయికి రూ.5 వేలు చొప్పున ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శన అలరించింది. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కోరాడ వెంకటరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బంక సత్యం, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, సర్పంచ్ చందక లక్ష్మి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, ఎంపీడీవో అడపా లవరాజు, వైస్ ఎంపీపీ పాండ్రింకి శ్రీను, సహకార సంఘం అధ్యక్షుడు పాండ్రింకి అప్పారావు, నాయకులు బీఆర్‌బీ నాయుడు, బొట్టా రామకృష్ణ, కోరాడ అప్పలస్వామినాయుడు, చందక సూరిబాబు, లెంక రాంబాబు, పిన్నింటి వెంకటరమణ, పడాల రాము, షిణగం రామారావు, చిన్న రామారావు పాల్గొన్నారు.

పద్మనాభం: గ్రామీణ ప్రాంతాల్లోని యువతీ, యువకుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలు వెలికి తీసేందుకే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే ముతంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. పద్మనాభంలోని గోస్తనీ విద్యాపీఠ్‌లో మంగళవారం సాయంత్రం ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసం పెంపొందుతుందన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జరిగే క్రీడా పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు పాల్గొనాలనేదే సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ధ్యేయమన్నారు. వారానికోసారి స్పోర్ట్స్ మీట్ నిర్వహించాలని ఎంఈవోలను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, ట్రైనీ కలెక్టర్ మాధురి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, ఎంపీడీవో కె.ప్రభాకరరావు, తహసీల్దార్ కె.వేణుగోపాల్, ఎంఈవోలు పి.రమణ, ఎస్‌డీ బాబూలాల్, వైఎస్సార్ సీపీ నాయకులు తాలాడ పద్మనాభం, మొకర అప్పలనాయుడు, మరగడ అప్పారావు, అముజూరి అప్పారావు, బోని సన్యాసినాయుడు పాల్గొన్నారు.



పద్మనాభంలో క్రీడాకారులతో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు



పోటీలు ప్రారంభిస్తున్న మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతు



క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

సుందరంగా థీమ్ పార్కుల అభివృద్ధి



షిప్‌యార్డు లే అవుట్‌లోని యోగా థీమ్ పార్కు పరిశీలిస్తున్న నగర కమిషనర్ సాయికాంత్ వర్మ

పీఎం పాలెం : ఆధునిక సమాజానికి అనుగుణంగా ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా థీమ్ పార్కులు తీర్చిదిద్దుతున్నామని జీవీఎంసీ కమిషనర్ సాయి కాంత్ వర్మ అన్నారు. జీవీఎంసీ 6, 8 వార్డుల పరిధిలో నిర్మాణంలో ఉన్న థీమ్ పార్కులను మంగళవారం ఆయన పరిశీలించారు. పీఎం పాలెం షిప్‌యార్డు లే అవుట్‌లో నిర్మిస్తున్న యోగా థీమ్ పార్కును, బక్కన్నపాలెం బుచ్చిరాజు లే అవుట్‌లోని స్పోర్ట్స్ థీమ్ పార్కును, ఎమ్మెస్సార్ లే అవుట్‌లోని ల్యాండ్ స్కేప్ థీమ్ పార్కును, వైఎల్‌పీ లే అవుట్ ఫామ్ గార్డెన్ పార్కును పరిశీలించారు. యోగా థీమ్ పార్కును పచ్చని మొక్కలతో నింపాలని, స్పోర్ట్స్ థీమ్ పార్కులో వాలీబాల్, షటిల్, క్రికెట్ నెట్ ప్రాక్టీస్ ఏరియాలో గ్రీనరీ కోసం ఆకర్షణీయమైన మొక్కలు 15 రోజుల్లో నాటాలని ఆదేశించారు. అనంతరం కొమ్మాది జంక్షన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించారు. లా కాలేజీ జంక్షన్ ప్రమాదకరంగా ఉన్నందున వీ కన్వెన్షన్ ఎదురుగా స్థలం సూచిస్తూ జంక్షన్ తరలించడానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జెడ్సీ కనక మహాలక్ష్మిని ఆదేశించారు. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టీ కల్చరల్ ఎం.దామోదర రావు, పర్యవేక్షక ఇంజినీర్ శాంసన్ రాజు పాల్గొన్నారు.



నిర్మాణం పూర్తయిన స్పోర్ట్స్ థీమ్ పార్కు

క్లుప్తంగా

నాగవంశీయులకు వైఎస్సార్‌సీపీతోనే గుర్తింపు

కొమ్మాది: నాగవంశీయులకు గుర్తింపు తెచ్చిన ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ అని ఆ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, నాగవంశం సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొడ్డు అప్పలనాయుడు అన్నారు. తమ నాగవంశం కులానికి చెందిన బోని శ్రీనును విశాఖ ఈస్ట్ క్లస్టర్ – 1 యువజన విభాగం అధ్యక్షుడిగా నియమించిన సందర్భంగా శ్రీనుతో కలిసి ఎండాడలో గల వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులను మంగళవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీవారికి ప్రత్యేక హోమం



హోమంలో పాల్గొన్న భక్తులు

భీమునిపట్నం: భీమిలిలోని కృష్ణాకాలనీ కొండ పైనున్న కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద మంగళవారం శ్రీవారికి ప్రత్యేక హోమం నిర్వహించారు. పుష్యమాస పౌర్ణమి సందర్భంగా హోమం, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు గాడు అప్పలనాయుడు, రేలంగి పెదబాబు, కె.ముత్యాలరావు, ఎం.సత్యానందం, ఎం.శంకర్, గాడు ఆనంద్ పాల్గొన్నారు.

ప్రకృతి పంటలతో ఆరోగ్యం



మొక్కలు పంచుతున్న జేవీ రత్నం

కొమ్మాది: ప్రకృతి ఆధారంగా పంటలు పండించి ఆరోగ్యకరంగా జీవించుదామని గ్రీన్ క్లైమేట్ టీమ్ వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం అన్నారు. జీవీఎంసీ 8వ వార్డు ఎండాడ రాజీవ్ నగర్‌లో మంగళవారం జీవీఎంసీ అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ విభాగం ఎకో వైజాగ్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా టమాటో, గుత్తి వంగ, పచ్చిమిర్చి పంటల నారు, బంతి నారు పంపిణీ చేశారు. ఇంటిపైన, ఇంటి చుట్టుపక్కల ప్రాంతాల్లో విస్తృతంగా కూరగాయ తోటలు పెంచాలని కోరారు.

అదుపుతప్పి ఆటో బోల్తా



తుప్పల్లో బోల్తాపడిన ఆటో

కొమ్మాది: బీచ్‌రోడ్డులో ఓ ఆటో బోల్తా పడింది. వైజాగ్ నుంచి భీమిలి వైపు వెళ్తున్న ఆటో నగరపాలెం జంక్షన్ సమీపంలో గల బ్రిడ్జి వద్ద అదుపుతప్పి కిందకు పడిపోయింది. ఈ క్రమంలో ఆటో నడుపుతున్న రాజు చాకచక్యంగా బయటపడ్డాడు. ఆ సమయంలో ఆటోలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

పథకాలు వినియోగించుకోవాలి

పద్మనాభం: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పోషణ్ అభియాన్ వంటి సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ భీమునిపట్నం నియోజకవర్గ కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు సూచించారు. మండలంలోని చిన్నాపురం, ఐనాడ గ్రామాల్లో మంగళవారం వికసిత్ భారత్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోషణ్ అభియాన్ గర్భిణులకు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు గాయత్రి, అనంతనాగ్, బీజేపీ మండల అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరావు, నాయకులు కె.అప్పన్న, పరిదేశినాయుడు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు ఆటంకం



కొండపేట వద్ద పంప్‌హౌస్ మార్గంలో పగిలిన పైప్‌లైన్

తగరపువలస: జీవీఎంసీ భీమిలి జోన్‌లో మంగళవారం ఉదయం తాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. ప్రస్తుతం కొండపేట పంప్‌హౌస్ నుంచి భీమిలి రోడ్డు మీదుగా చిట్టివలస గణేష్ థియేటర్ వరకు కొత్తగా పైప్‌లైన్ నిర్మాణం జరుగుతోంది. ఈ పైప్‌లైన్ కోసం యంత్రాలతో గోతులు తవ్వుతుండగా పాత పైప్‌లైన్‌కు తగిలి పగిలిపోయింది. ఉదయం నీటి సరఫరా ప్రారంభించిన వెంటనే పైప్‌లైన్ పగిలిన చోట నీరు విరజిమ్మడంతో వెంటనే సరఫరా నిలిచిపోయింది. అనుకోని అవాంతరం కారణంగా నీటి సరఫరా జరగక ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడ్డారు. ఈ పైప్‌లైన్‌కు నీటి సరఫరా ఇంజినీరింగ్ సిబ్బంది వెంటనే మరమ్మతులు నిర్వహించారు. బుధవారం ట్రయల్ రన్ తర్వాత మరమ్మతులు చేసిన పైప్‌లైన్ నిలబడుతుందా..?, లేదా..?, మళ్లీ మరమ్మతులు చేయాలా వేచి చూడనున్నారు. కొండపేట, గుడివాడ రహదారుల కూడలిలో పైప్‌లైన్ పగిలిన కారణంగా మూడువైపులా రాకపోకలు నిలిచిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

హిందూ ధర్మాన్ని అందరూ ఆచరించాలి



మజ్జివలస ఎస్సీ కాలనీలో దత్త జయంతి వేడుకలకు హాజరైన గ్రామపెద్దలు

తగరపువలస: ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని ఆచరిస్తూ ప్రచారం చేయాలని వ్యవసాయశాఖ జిల్లా సలహా మండలి చైర్మన్ దాట్ల పెదబాబు అన్నారు. భీమిలి మండలం మజ్జివలస ఎస్సీ కాలనీలో గుడిలోవ విజ్ఞాన్ విహార్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన దత్త జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. యువత చెడు మార్గంలో పయనించకుండా ఉండేందుకు భక్తిమార్గం వైపు నడవాలని సూచించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయునికి ప్రత్యేక పూజలు, హోమాలు, అన్నప్రసాదాల పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు, వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, సర్పంచ్‌లు తుపాకుల ఆదిలక్ష్మి, అప్పలరాజు, గాడు వెంకటనారాయణ, లచ్చుభుక్త జగదీష్, నీలాపు సూర్యనారాయణరెడ్డి, గాడు వెంకటరావు, సురాల వెంకటరావు, కొయ్య రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా ఓటర్ల తుది జాబితా



సమావేశంలో రాజకీయ పార్టీల నాయకులు, ఆర్డీవో భాస్కరరెడ్డి

భీమునిపట్నం: భీమిలి నియోజకవర్గానికి సంబంధించి తుది ఓటర్ల జాబితాను పక్కాగా రూపొందిస్తున్నామని ఆర్డీవో, నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి ఎస్.భాస్కరరెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం రాజకీయ పార్టీల స్థానిక నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త ఓటర్ల నమోదు గడువు పూర్తయిందని, దాని ప్రకారం జాబితాలో వారి వివరాలు కూడా నమోదు చేస్తామన్నారు. జనవరి 5కి పూర్తి తుది జాబితా రూపొందించి ప్రదర్శిస్తామని, ఇందుకోసం అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇక్కడి ఓటర్ల పేర్లు వేరే నియోజకవర్గంలో, వేరే నియోజకవర్గంలోని వారి ఓట్లు ఇక్కడా పునరావృతమయ్యాయని, పరిశీలించి సవరిస్తామని తెలిపారు. డబల్ ఎంట్రీలు, తొలగింపులు, సవరణలకు సంబంధించి బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి పరిశీలించి, చర్యలు తీసుకున్నాన్నారు. సమావేశంలో నాయకులు అల్లిపిల్లి నర్సింగరావు, గంటా నూకరాజు, పి.రజనీకాంత్, కొక్కిరి అప్పన్న పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ వ్యవస్థాపక దినోత్సవం

తగరపువలస: సీపీఐ 99వ వ్యవస్థాపక దినోత్సవం గుజ్జు రామునాయుడు భవన్ వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు కానూరి రాంబాబు అరుణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం సీపీఐ, ఏఐటీయూసీ నాయకుడు అల్లు బాబూరావు మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులు, ఉద్యోగులు, మహిళల హక్కుల కోసం పోరాడుతున్నామన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ ఉద్యోగుల హక్కులు కాలరాస్తోందన్నారు. దీనిపై ప్రతి ఒక్కరూ ప్రతిఘటించాలన్నారు. కార్యక్రమంలో మోర అప్పలరాజు, నూలు ఆదినారాయణ, మావూరి వీర్రాజు, జల్లు సూర్యనారాయణ, మామిడి సన్నిబాబు, పల్ల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



జీఆర్ భవన్ వద్ద సీపీఐ నాయకులు

మధురవాడ: నిరంతరం పేదల కోసం పోరాడేది సీపీఐ అని ఆ పార్టీ మధురవాడ ఏరియా సమితి కార్యదర్శి సత్యనారాయణ అన్నారు.

స్థానిక సీపీఐ కార్యాలయం వద్ద ఆ పార్టీ 99వ వ్యవస్థాపక దినోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో కె.మేఘూరావు, ఎం.బేగం, జి.వేలంగినిరావు, పి.కాంతమ్మ, పి.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం



విద్యార్థులకు ట్యాబ్‌లు అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, కలెక్టర్ మల్లికార్జున తదితరులు

- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

మధురవాడ: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యకి ఎంతో ప్రాధాన్యమిస్తున్నారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తదితరులతో కలిసి విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన ట్యాబ్స్ పంపిణీ చేశారు. ఇక్కడ 717 మంది 8వ తరగతి విద్యార్థులకు ఒక్కొక్కటి సుమారు రూ.33 వేలు విలువ చేసే బై జ్యూస్ కంటెంట్‌తో అందజేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు, ఏపీ నగరాలు కార్పొరేషన్ చైర్‌పర్సన్ పిళ్లా సుజాత, పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ బుడుమూరి మీనా, సభ్యులు పిళ్లా సూరిబాబు, జ్యోతిష్, మాజీ కార్పొరేటర్ పోతిన హనుమంతురావు, వార్డు ఇన్‌చార్జ్‌లు బొట్ట అప్పలరాజు, పోతిన శ్రీనివాసరావు, జేసీఎస్ కన్వీనర్ గాదే రోశిరెడ్డి, పోతిన మూర్తిబాబు, డిప్యూటీ డీఈవో గౌరీశంకర్, ప్రధానోపాధ్యాయుడు ఎం.రాజబాబు, పలువురు అధికారులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

పద్మనాభం: రాష్ట్రంలోని అర్హులందరికీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని రెడ్డిపల్లిలో మంగళవారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ పార్టీకి ఓటేయని వారికి కూడా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. రాష్ట్రంలో అవినీతి రహిత పాలన సాగిస్తున్నట్టు తెలిపారు. ప్రతి గ్రామంలోనూ 95 శాతం మందికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. రెడ్డిపల్లి సచివాలయం పరిధిలో అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపంలో రూ.51 కోట్లు వెచ్చించినట్టు తెలిపారు. అనంతరం సంక్షేమ పథకాల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రూ.98.19 లక్షల జల జీవన్ మిషన్ నిధులతో మద్రిబంద, భద్రయ్యపేట, రెల్లిపేట, రెడ్డిపల్లి, సుంకరపేటకు ఇంటింటికీ కుళాయిల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సచివాలయంలో సంక్షేమ పథకాల ఫ్లెక్సీ ఆవిష్కరించారు. 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమానికి సంబంధించిన పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, వైస్ ఎంపీపీ ఈర్ల రాజేశ్వరి, ఉప సర్పంచ్, వైఎస్సార్ సీపీ నాయకుడు సిరుగుడి ఆదినారాయణ, నాయకులు ఈర్ల ఈశ్వరరావు, సుంకర బంగారప్పుడు, జి.వి.కె.కె.వర్మ, తోనంగి అప్పలనాయుడు, బేపల గురునాయుడు, ఎంపీడీవో కె.ప్రభాకరరావు, తహసీల్దార్ కె.వేణుగోపాల్ పాల్గొన్నారు.



రెడ్డిపల్లిలో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

రాగద్వేషాలు విడిస్తేనే సచ్ఛీలత

తగరపువలస: రాగద్వేషాలు విడిచి పెట్టినవారే సచ్ఛీలురు అవుతారని చిట్టివలసకు చెందిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త సుంకరి రాంప్రసాద్ అన్నారు. గీతాజయంతి ఉత్సవాల్లో భాగంగా గీతా ప్రచార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆయన జ్ఞానయోగంపై ప్రవచనం చేశారు. మనలోని అజ్ఞానాన్ని పారద్రోలడానికి జ్ఞానాన్ని సముపార్జించుకోవాలని భగవానుడు అర్జునికి ఉపదేశం చేశారన్నారు. దుష్టులను శిక్షించి శిష్టులను రక్షించడానికి భగవానుడు ఏ యుగమునందైనా అవతరించన్నునట్టు చెప్పారన్నారు. కర్మ ఫలములను ఆచరించుట ద్వారా వాటి నుంచి విముక్తులం కావచ్చన్నారు.

ఈశ్వరార్పణ, పరోపకారం, కర్మ ఫలాల కోసమే యజ్ఞయాగాదులన్నారు. క్షత్రియులు ధర్మాన్ని రక్షించడానికే ఉండాలన్నారు. ఈ సందర్భంగా ప్రవచనకర్తను సంఘ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ



వేపాకుల అలంకరణలో రాస పోలమాంబ




రేగు, కమలా, దానిమ్మ పండ్ల అలంకరణలో కొత్తమ్మవారు

తగరపువలస: జీవీఎంసీ ఒకటో వార్డు సంతపేట, కొత్తపేట గ్రామదేవత కొత్తమ్మతల్లిని మంగళవారం సంతపేట రాయల్ రెడ్డీస్ యూత్ ఆధ్వర్యంలో రేగు, దానిమ్మ, కమలా పండ్లతో అలంకరించారు. ఈ అలంకరణకు పాలిశెట్టి పైడిరాజు, జానకి, బి.సంతోష్‌కుమార్, శ్రావణి దంపతులు ఆర్థిక సహకారం అందించారు. భీమిలి మండలం చిప్పాడకు చెందిన సాడి కుమార్, తాళ్లవలసకు చెందిన బోని ఈశ్వరరావు అలంకరణ పూర్తి చేశారు. భీమిలి మండలం మజ్జివలసకు చెందిన గ్రామదేవత రాస పోలమాంబను నిర్వాహకులు వేపాకులతో అలంకరించారు. ఈ సందర్భంగా టి.లోకేష్‌రెడ్డి, కె.మనోజ్‌రెడ్డి, పి.నవీన్ రెడ్డి, టి.అప్పలరాసయ్య, రాసమ్మ ప్రసాదాలు పంపిణీ చేశారు.

బలరాముని అలంకరణలో అప్పన్న

సింహాచలం: సింహగిరిపై జరుగుతున్న రాపత్తు ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజు మంగళవారం శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామి బలరాముని అలంకరణలో దర్శనమిచ్చారు. స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని బలరాముడిగా అలంకరించి శ్రీదేవి, భూదేవి సమేతంగా పల్లకిలో అధిష్ఠింపజేశారు. ఆళ్వారులను వేరొక పల్లకిలో వేంజేంపచేసి, సాయంత్రం సింహగిరి మాడ వీధుల్లో తిరువీధి నిర్వహించారు. భక్తులు స్వామిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు.



అలంకరణలో ఉత్సవమూర్తులు